# నవతరం

తెలంగాణ రౌండప్

శుక్రవారం, ఫిబ్రవరి 3, 2023 పేజీలు 8


## టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 పరీక్ష తేదీ ఖరారు

హైదరాబాద్, ఫిబ్రవరి 02 ( నవతరం): టీఎస్‌పీఎస్సీ గ్రూప్-4 పరీక్షకు షెడ్యూల్ విడుదలైంది. జులై 1న ఈ పరీక్ష నిర్వహించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఉదయం 10 గంటల నుంచి 12. 30 గంటల వరకు పేపర్ -1బీ మధ్యాహ్నం 2.30 గంల నుంచి సాయంత్రం 5గంటల వరకు పేపర్-2 పరీక్ష నిర్వహించనున్నట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ శాఖల్లో భర్తీచేసే 8, 180 గ్రూప్- 4 ఉద్యోగాలకు గతేడాది డిసెంబర్‌లో నోటిఫికేషన్ ఇవ్వగా భారీ సంఖ్యలో అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. తొలుత జనవరి 30తో దరఖాస్తులకు గడువు ముగియడంతో విద్యార్థుల ఇబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొని ఆఖరి గడువును ఫిబ్రవరి 3వరకు పొడిగిస్తూ ఇటీవల టీఎస్‌పీఎస్సీ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే.

## చంద్రబాబును మించిన బాబు

ఇటీవల కొద్దికాలంగా భవన నిర్మాణాలు జోరుగా కట్టడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. చాలా వరకు అనుమతులు లేకుండానే కొనసాగుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మండల్ పరిధిలో దాదాపుగా 50కి పైగానే ఇటుక బట్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కు చెందిన కొంతమంది వ్యాపారులు వారిలో ఓ బడా 'బాబు' కొంత వ్యవసాయ భూమిని కొన్ని సంవత్సరాలకు లీజుకు తీసుకొని మొదటిగా చిన్న ఇటుక బట్టిని ఆ భూమిలో పెట్టి అధికారులను మ్యనేజ్ చేస్తూ దానికి అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటుక బట్టి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సామ్రాజ్యంలో జీరో దందాతో లక్షలు కోట్లు దండుకుంటున్న కొందరు ఇటుక బట్టే వ్యాపారుల తతంగం వారి ఆగడాలు ఎంత మేర ఉన్నాయి, అమాయక కార్మికులను పొట్ట కొడుతూ ఎన్ని లక్షలు దండుకుంటున్నారు అనే వివరాలతో 'నవతరం తెలుగు దినపత్రిక' ప్రత్యేక కథనం మీ ముందుకు...

**చంద్రబాబు అక్రమ ఇటుక బట్టీలపై ప్రత్యేక కథనం త్వరలో....**

### గండి మైసమ్మలో సత్తా చాటుకున్న ఆంధ్రావాలా





- ఇటుక బట్టీల పేరుతో కోట్లు గడిస్తున్న ఈ మాయగాడికి కళ్లెంపడేనా
- నాకెంత నీకెంత అంటూ దండుకుంటూ లక్షలు స్వాహ చేస్తున్న ఇటుక బట్టి మాఫియా
- జీరో దందాతో తన సామ్రాజ్యాన్ని చాటుకుంటున్న చంద్రబాబు
- చంద్రబాబుకు అడ్డుకట్టా వేసే బాబు లేడా.. దుండిగల్ గండి మైసమ్మ లో అక్రమ ఇటుక దందా
- కుదిరితే బేరసారాలు లేకపోతే అక్రమ కేసులు.. స్థానిక ఎమ్మార్వోకు ముట్టిన ముడుపులు ఎంత?..
- చర్యలు తీసుకోమంటే కాలయాపన చేస్తారా?ఈ అక్రమాలపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు
- ఇటుక బట్టీలు....అక్రమ పుట్టలు దుండిగల్లో భారీ ఇటుక బట్టీల సామ్రాజ్యం!
- అనుమతి నిల్.. కలెక్షన్ ఫుల్‌చెరువు నుంచి మట్టి తరలింపు.. అనుమతులు లేకుండా బట్టీలు ఎలా సాధ్యం?
- అక్రమంగా మట్టి, కలప, బొగ్గు రవాణా..!.. ఉచిత కరెంట్... బట్టీలకు వాడుతున్నారా??

**ఆ బాబు చెప్తే ఎవరైనా వినాల్సిందేనంట..**

## మూసాపేట్ సర్కిల్‌లో మామూళ్ళ నిర్మాణాలు

- పట్టించుకోని టౌన్‌ప్లానింగ్ అధికారులు
- మున్సిపల్ ఆదాయానికి భారీగా గండి
- కెపిహెచ్బి డివిజన్ లో వెలసిన ఉంగరాల బాబా
- అక్రమ కట్టడాలతో దర్జాగా నాలుగు రాళ్లు వెనకేసుకుంటున్న బాబా
- నాయకుల అండ నా వెనకుంది నన్ను ఆపేది ఎవరని అధికారులకే సవాళ్లు...
- బాబా మంత్రానికి డిసి అయినా ఓ మూలన కూర్చోవాల్సిందే...

**మరి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసేది ఎవరు?..**

కూకట్ పల్లి : మూసాపేట్ సర్కిల్ పరిధిలో కెపిహెచ్బి డివిజన్లోని సర్దార్ పటేల్ నగర్, గోపాల్ రావు నగర్, తొమ్మిదవ పేజ్, ఇలా చెప్పుకుంటూ పోతే అక్రమ నిర్మాణాలకు అంతే లేదు. మూసాపేట సర్కిల్లో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. మామూలు ఇచ్చుకో ..ఏదైనా కట్టుకో అనే విధంగా సర్కిల్లో నిబంధనలకు విరుద్ధంగా కట్టడాలు వెలుస్తున్నాయి. కెపిహెచ్ బీ డివిజన్ లో ఉంగరాల బాబా వెలిశాడు. ఇలా అక్రమ నిర్మాణాలు నిర్మిస్తూ ప్రజలపై భారం మోపుతూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ కోట్లకు పడగలెత్తాడు. ఉంగరాల బాబా అక్రమ నిర్మాణాలు ఆకాశాన్ని తాకుతున్న అధికారులు సైతం అటువైపు కన్నెత్తి చూడడం లేదు. బాబా మంత్రానికి డిసి అయినా ఓ మూలన కూర్చోవాల్సిందేనా?..ఈ బాబాకు సెక్షన్ ఆఫీసర్లు ఓ లెక్క.. ఇంత జరుగుతున్న జోనల్ కమిషనర్ ఈ బాబాపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల ఈ బాబాపై కేటీఆర్ సైతం ఉంగరాలను చూసి నవ్వుతూ ఎందుకు పెట్టుకున్నావు ఇంట్లో వాళ్ళు ఏమి అడగరా అని ప్రశ్నించగా దానికే ఆ బాబా జాతక రీత్యా కాలం కలిసి వస్తే రానున్న రోజుల్లో కార్పొరేటర్ గా పోటీచెసి గెలవడానికి ఈ జాతక రంగురాళ్ల ఉంగరాలను ధరించాను అని సమాధానం ఇచ్చాడని పలు పత్రికల్లో సైతం వార్తా కథనాలు వెలువడ్డాయి .కానీ అసలు తెర వెనుక ఉన్న రహస్యం ఏమిటంటే..

ఈ రంగు రాళ్లు ధరిస్తే అక్రమ సంపాదన ఎంతైనా కూడబెట్టుకోవచ్చునని అక్రమంగా నిర్మాణాలు నిర్మిస్తూ అందిన కాడికి దోచుకోవడమే

(మిగతా 6వ పేజీలో)



# హత్యకేసులో ఏడుగురు నిందితుల అరెస్ట్

## హత్య కు వాడిన కత్తులు, ఆటో స్వాధీనం

గోదావరిఖని / హైదరాబాద్, నవతరం: మంథని సుమన్ పై దాడి చేసి విచక్షణ రహితంగా నరికి చంపిన ఘటన గోదావరిఖని లో కలకలం రేపింది. హత్యకేసును ఛేదించిన గోదావరిఖని పోలీసులు ఏడుగురు నిందితులను అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు పెద్దపెల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపీఎస్. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తేది 29-01-2023 రొజున 22:30 గంటలకు పిర్యాది మంథని కొమురమ్మ హనునగర్, గోదావరిఖని పోలీస్ స్టేషన్ కి వచ్చి తన కుమారుడు మంథని సుమన్ గాంధీ చౌరస్తా గోదావరిఖని నందు శివ సాయి వర్మ ఫాస్ట్ ఫుడ్ అండ్ బిర్యాని సెంటర్ నడుపుతున్నాడు. ఇంతకుముందు 2018 సంవత్సరంలో తన కొడుకు అయిన సుమన్ ధనాల శివశంకర్ అలియాస్ చిన్న అనునతని హత్య కేసులో నేరస్తుడు. అట్టి పగ మనసులో పెట్టుకొని అన్నయ్య చిన్న అన్నయ్య అయినటువంటి ధనాల చంద్రశేఖర్, ఇంకొక వ్యక్తి కలిసి రాత్రి 8:30 గంటల సమయంలో హోటల్ కి వెళ్లి చాయ్ తాగి తిరిగి షాప్ కు వస్తున్న తన కొడుకు సుమన్ పై కత్తులతో దాడి చేసి విచక్షణారహితంగా పొడిచి నరకగా తీవ్రంగా గాయపడి గాయపడి గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించడం జరిగిందని ఫిర్యాదు చేయగా వెంటనే రమేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పెద్దపల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపిఎస్, గోదావరిఖని ఏసీపీ గిరిప్రసాద్ పర్యవేక్షణలో ప్రత్యేకమైన ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా దనాల చంద్రశేఖర్ 5 ఇంక్లైన్ లో ఉన్నాడనే నమ్మదగిన సమాచారం మేరకు వన్ టౌన్ పోలీసులు వెళ్లి అదుపులోకి తీసుకున్నారు. నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు బాబి , శ్రీను, స్వరూప లను 8 ఇంక్లైన్ లోని నిందితుని బావ శ్రీను ఇంటి వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది. మిగతా నిందితులైన ఆనంద్, అజయ్, శశి లను రామగుండంలోని ఆనంద్ ఇంటి వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగింది. నిందితుల నుండి మూడు కత్తులు, ఆటోనెంబర్ %టూ02ఖా% 9730, రక్తం మరకలు ఉన్న నిందితుడు ధనాల చంద్రశేఖర్ షర్ట్, 5 సెల్ ఫోన్లు, నిందితునిడు ధనాల చంద్రశేఖర్ చెప్పులు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు దనాల చంద్రశేఖర్ తండ్రి రామారావు, 38 సంవత్సరాలు కులము రెల్లి వృత్తి స్కావెంగేర్ ఇంటి నెంబర్ 8-2-560, లేనిన్నగర్, గోదావరిఖని ప్రస్తుతం విజయవాడ లో ఉంటున్నాడు, నిందితుని పై గోదావరిఖని ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్ నందు రౌడి షీట్ కలదు. గతం లో నిందితునిపై చాలా కేసులు ఉన్నందున 2019 లో పి.డి యాక్ట్ పెట్టి వరంగల్ సెంట్రల్ జైలు కు పంపడం జరిగింది. నిందితుడు వరంగల్ జైలు నందు మరియు చంచల్ గూడా జైలు నందు శిక్ష అనుభవించాడు. వరంగల్ జైలు లో ఉన్న సమయంలో వేముల నవీన్ అలియాస్ బాబి అనే వ్యక్తి పరిచయమైనాడు. వీరు జైలు నుంచి విడుదలైన తరువత కూడ ఫోన్ లు మాట్లాడుకుంటూ స్నేహం చేసారు. అనంతరం, 2018 లో నిందితుని తమ్ముడు ఐన దానాల శివశంకేర్ అలియాస్ చిన్న ను గోదావరిఖని కి చెందిన మంథని సుమన్ అనునతడు చంపినాడు. ఆరోజు నుండి ఎలాగైనా సరే మంథని సుమన్ ని చంపాలని ప్రయత్నం చేశాడు. సంక్రాంతి కి వచ్చినప్పుడు మంథని సుమన్ పై ప్రతీకారం తీర్చుకోడానికి నిందితుడి దానాల చంద్రశేఖర్ పెద్ద బావ ఐన మాదుగుల శ్రీను, చెల్లె ఐన స్వరూప 8 ఇంక్లైన్ కాలనీ గోదావరిఖని, అల్లుడు ఐన అజయ్ లతో కలిసి చంపాలని నిర్ణయం తీసుకున్నారు. అవకాశం కోసం ఎదురు చూస్తుండగా, బాబి సహాయం తీసుకొని మంథని సుమన్ ను చంపడం సులువు అనుకోని గత 15 రోజుల నుండి బాబి తో ఫోన్ లో మాట్లాడుతూ సహాయం చేయమని అడిగాడు. నిందితుడు బాబిని ఈ సహాయం చేస్తే నువ్వు ఒక రెస్టారెంట్ పెట్టుకోడానికి కూడ డబ్బు సహాయం చేస్తాను అని చెప్పినాడు. తేది 28-01-2023 ఉదయంన రేపు మంథని సుమన్ ను ఎట్టి పరిస్తితులోనైన చంపాలని నిర్ణయించుకొని ఇట్టి విషయం నిందితుడు తన బావ శ్రీను కు మరియు బాబి కి చెప్పినాడు. బాబి హైదరాబాద్ నుండి గోదావరిఖని కి బస్సులో బయలుదేరినాడు. తరువాత నిందితుడు తన అల్లుడు అజయ్ కి ఫోన్ చేసి రెండు కత్తులు తీసుకొని తన దగ్గర పెట్టుకొమ్మని చెప్పినాడు. 28-01-2023 నాడు చంద్ర శేఖర్, బాబి లు కలిసి రామగుండము లోని ఆనంద్ ఇంటికి చేరుకొన్నారు. తేది 29-1-2023 రోజున ఉదయం 11:00 గంటలకు నిందితుడు తన బావకి ఫోన్ చేసి తన దగ్గర వున్న కత్తి మరియు అజయ్ ని తీసుకొని రామగుండం లో గల ఆనంద్ వాళ్ళ ఇంటికి రమ్మని చెప్పగా, శ్రీను, అజయ్ లు వాళ్ళ దగ్గర గల మూడు కత్తులు తీసుకొని శ్రీను ఆటో లో వెళ్ళినారు. దానాల చంద్రశేఖర్, బాబి, శ్రీను, అజయ్ మరియు ఆనంద్ లు కలిసి ఈ విషయంను చేర్చించుకొని మంథని సుమన్ ను చంపాడానికి ఒక ప్లాన్ తయరుచేసుకున్నారు. తరువాత బాబి ఒకసారి ఏరియా చుసివద్దామని




అడుగగా అందజ మద్యాహ్నం 4.00 గంటల సమయంలో శ్రీను, బాబి, అజయ్ కలిసి ఆటో లో గోదావరిఖని చౌరస్తాకు వెళ్ళి చౌరస్తా ఏరియా ను రెక్కి చేసినారు. అక్కడ శశి వాళ్ళకి కలిసాడు శశి బాబి ప్రయాణం ఖర్చులకోసం 28 -01-2023 నాడు 1500 రూపాయలు పంపినాడు. గతంలోనే మంథని సుమన్ చంపడానికి నేను ఎవరికీ డబ్బులు వేయమంటే వారికీ డబ్బులు వేయాలని చంద్రశేఖర్ శశికి చెప్పాడు. సుమారు రాత్రి 8:00 గంటల సమయంలో 2 ఇంక్లైన్ ట్రాక్ నుండి గోదావరిఖని గాంధీ చౌరస్తా కు దానాల చంద్రశేఖర్, బాబి.. అజయ్ ఇచ్చిన రెండు కత్తులను చేరోకటి శ్రీను అతను తేచుకున్న కత్తితో ఆటోలో అందజ 8:20 గంటల సమయంలో చౌరస్తా కు చేరుకొని మృతుడు మంథని సుమన్ షాప్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ముందునుంచి ఒక రౌండ్ ఆటో లో తిరిగి మంథని సుమన్ యొక్క ఫాస్ట్ ఫుడ్ సెంటర్ కు ఎదురుగ రోడ్ కు అవతలివైపు ఆగి ఉండగా మంథని సుమన్ ఆటో ముందుకు రాగానే దానాల చంద్రశేఖర్, బాబి పట్టుకున్న కత్తులతో దిగి మంథని సుమన్ పై దాడి చేసి, కిందపడేసి నిందితులు దానాల చంద్రశేఖర్, బాబి విచాక్షనరహితంగా కత్తులతో పొడిచి నరికారు. అనంతరం అక్కడనుండి కత్తులను పట్టుకొని హనుమంనగర్ వెళ్ళే దారినుండి పారిపోయినారు. నిందితుని బావ ఐన శ్రీను ను పిలిపించుకుని, చెల్లె స్వరూపను ఆటో లో ఎక్కించుకొని ఇంటికి వెళ్లి ఆటో లోనే మూడు కత్తులను ఒక బస్తా సంచిలో వేసి ఆటో లో దాచిపెట్టారు. రక్తం మరుకలు గల నా షర్టును ఒక కవర్ లో పెట్టి అదే ఆటో లో పెట్టారు. తెల్లవారుజామున బాబి పెద్దపల్లి కి వెళ్లి రైలు లో హైదరాబాద్ కు పారిపోయాడు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన గోదావరిఖని సబ్ డివిజన్ పోలీస్ అధికారులను పెద్దపెల్లి డిసిపి వైభవ్ గైక్వాడ్ ఐపీఎస్, గోదావరిఖని ఏసీపీ గిరి ప్రసాద్ అభినందించారు.

# వంటల దుకాణంలో ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

కామారెడ్డి, నవతరం: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇళ్ల కేంద్రంలోని 46 వ వార్డులోని కటిక సంఘం వద్ద గల శ్రీనివాస్ వంటల దుకాణంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. వంటలు వండేటప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. వంటలు చేసే గదులు, వస్తు వులను అధికారులు పరిశీలించారు. వంట చేసేట ప్పుడు శు భ్రతను పాటించడం లేదని అధికారులు గుర్తించారు. వంటలకు ఉపయోగించే సామగ్రిని ఇష్టానుసారంగా ఉంచడంపై అధికారులు సీరియస్ అయ్యారు. వంటల్లో వాడే మసాలా దినుసులు కవర్లలో ఓపెన్ గా ఉంచడం, ఆహార పదార్థాలు ఉంచే ప్రాంతంలో బల్లులు తిరగడాన్ని గమనించిన అధికారులు బల్లులు తినే పదార్థాల్లో పడితే ఎలా అని నిర్వహకుని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ వస్తువులు పారవేయడంపై ప్రశ్నించిన అధికారికి ఈరోజే తీసుకొచ్చాం మేడమ్.. ఇప్పుడే తీసివేద్దాం అనుకు న్నాం మేడమ్.. ఏ రోజుకారోజు మాత్రమే కావాల్సిన వస్తువులు తెస్తున్నాం మేడమ్ అంటూ అధికారులను నమ్మించే ప్రయత్నం చేశారు. ఆహార పదార్థాల్లో వాడే కారం సాంపిల్ తీసుకున్నారు. నిర్వాహకుడు వంటలు చేపట్టే గదుల్లో అధికారులు తనిఖీలు చేపట్టగా ఒక గదికి అధికారులు ఇంకో గది నుంచి బయటకు వచ్చేలోపు తాళం వేసి తన వద్ద పనిచేసే వ్యక్తితో



తాళం చెవి అక్కడినుంచి పంపించేశాడు నిర్వాహకుడు. అధికారులు సడెన్ గా రావడంతో నిర్వాహకుడు గాబరా పడటాన్ని గమనించిన అధికారులు తాళం వేసిన గదిని ఓపెన్ చేయించాల్సిందేనని పట్టు బట్టారు. సుమారు 20 నిమిషాల పాటు తాళం తీయ కుండా అధికారులు వెళ్లిపోతారేమోనని నిర్వాహకుడు భావించినా అధికారులు అక్కడే ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాళం తీయడంతో అందులో ఉన్న అపరిశుభ్రత బయటపడింది. దాంతో వంటలు చేసే గదిలో పరిశుభ్రత లేకపోవడంతో మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్ నిర్వహకునికి 5 వేల ఫైన్ విధించారు. ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష మాట్లాడుతూ.. సాంపిల్ తీసుకున్నామని, నివేదికలో కల్తీ అని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్, ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత పాల్గొన్నారు.

# వంటల దుకాణంలో ఫుడ్ సేఫ్టీ అధికారి తనిఖీలు

కామారెడ్డి, నవతరం: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు తనిఖీలు చేపట్టారు. ఇళ్ల కేంద్రంలోని 46 వ వార్డులోని కటిక సంఘం వద్ద గల శ్రీనివాస్ వంటల దుకాణంలో జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష ఆధ్వర్యంలో తనిఖీ నిర్వహించారు. వంటలు వండేటప్పుడు నాణ్యతా ప్రమాణాలు పాటించడం లేదన్న ఫిర్యాదు మేరకు ఈ తనిఖీ నిర్వహించారు. వంటలు చేసే గదులు, వస్తువులను అధికారులు పరిశీలించారు. వంట చేసేటప్పుడు శుభ్రతను పాటించడం లేదని అధికారులు గుర్తించారు. వంటలకు ఉపయోగించే సామగ్రిని ఇష్టానుసారంగా ఉంచడంపై అధికారులు సీరియస్



అయ్యారు. వంటల్లో వాడే మసాలా దినుసులు కవర్లలో ఓపెన్ గా ఉంచడం, ఆహార పదార్థాలు ఉంచే ప్రాంతంలో బల్లులు తిరగడాన్ని గమనించిన అధికారులు బల్లులు తినే పదార్థాల్లో పడితే ఎలా అని నిర్వహకుని ప్రశ్నించారు. ఎక్కడికక్కడ వస్తువులు పారవేయడంపై ప్రశ్నించిన అధికారికి ఈరోజే తీసుకొచ్చాం మేడమ్.. ఇప్పుడే తీసివేద్దాం అనుకున్నాం మేడమ్.. ఏ రోజుకారోజు మాత్రమే కావాల్సిన వస్తువులు తెస్తున్నాం మేడమ్ అంటూ అధికారులను నమ్మించే ప్రయత్నం చేశారు. ఆహార పదార్థాల్లో వాడే కారం సాంపిల్ తీసుకున్నారు. నిర్వాహకుడు వంటలు చేపట్టే గదుల్లో అధికారులు తనిఖీలు చేపట్టగా ఒక గదికి అధికారులు ఇంకో గది నుంచి బయటకు వచ్చేలోపు తాళం వేసి తన వద్ద పనిచేసే వ్యక్తితో తాళం చెవి అక్కడినుంచి పంపించేశాడు నిర్వాహకుడు. అధికారులు సడెన్ గా రావడంతో నిర్వాహకుడు గాబరా పడటాన్ని గమనించిన అధికారులు తాళం వేసిన గదిని ఓపెన్ చేయించాల్సిందేనని పట్టుబట్టారు. సుమారు 20 నిమిషాల పాటు తాళం తీయకుండా అధికారులు వెళ్లిపోతారేమోనని నిర్వాహకుడు భావించినా అధికారులు అక్కడే ఉండటంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాళం తీయడంతో అందులో ఉన్న అపరిశుభ్రత బయటపడింది. దాంతో వంటలు చేసే గదిలో పరిశుభ్రత లేకపోవడంతో మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్ నిర్వహకునికి 5 వేల ఫైన్ విధించారు. ఫుడ్ సేఫ్టీ అధికారిని శిరీష మాట్లాడుతూ.. సాంపిల్ తీసుకున్నామని, నివేదికలో కల్తీ అని తేలితే చర్యలు తీసుకుంటామన్నారు. ఈ తనిఖీలో మున్సిపల్ సానిటరీ ఇన్ స్పెక్టర్ రవీందర్, ఇంచార్జి ఫుడ్ సేఫ్టీ అధికారిని సునీత పాల్గొన్నారు.



## డాక్టర్ మట్టా దయానంద్ ని పరామర్శించిన తాటి

ములకలపల్లి, ఫిబ్రవరి 02 (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు, టిపిసిసి తాటి వెంక ్టేశ్వర్లు ఖమ్మం జిల్లా నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ ని కొం డాపూర్, కిమ్స్ హాస్పటల్ లో కలుసుకొని వారి ఆరోగ్య వివరాలు తెలుసుకొని, దయానంద్ సతీమణి డాక్టర్ మట్టా రాఘమయి తో మాట్లాడి డాక్టర్ మట్టా దయానంద్ పూర్తి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకొని, వారి కుటుంబానికి ధైర్యం చెప్పారు అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తాటి వెంకటేశ్వర్లు.



## కాలనీవాసులకు అండగా ఉంటా

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 2 (నవతరం): గాజులరామారం డివిజన్ లోని థీమ్ పార్క్ లో ఉన్న కుంటనీళ్ళను మళ్లించడానికి ఇరిగేషన్ శాఖ అధికారులు నూతనంగా తూమూ ఎర్పాటు చేసేందుకు పనులు ప్రారంభించారు. దీని మూలాన పార్క్ కింద ఉన్నటువంటి వీణస్ ఎంక్లేవ్ ఎక్స్టెన్షన్, వోక్షిత్ ఎంక్లవ్, ఇతర కాలనీలో గతంలో లాగా మునిగిపోయే ప్రమాదం ఉందని కాలనీ వాసులు బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ కు తెలియచేసారు. ఈ విషయమై భాస్కర్... ఎమ్మెల్యే కెపి వివేకానంద దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే తక్షణమే స్పందిస్తూ ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి పనులను నిలిపివేయించడం జరిగింది. కాలనీవాసులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అండగా ఉండి తానే స్వయంగా పర్యటించి ఈ సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో దానం శ్రీనివాస్, ప్రతాప్ రెడ్డి, ఆనంద్ రావు, కరుణాకర్, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ సమీర్, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి పిల్లలకు పలకల పంపిణీ

## వృద్ధులకు అన్నదానం చేసిన స్పెక్ట్రా గ్రూప్ టీం

కూకట్ పల్లి, ఫిబ్రవరి 02 (నవతరం): జగద్గిరిగుట్ట డివిజన్ రాజీవ్ గృహకల్ప ప్రాంతంలోని అంగన్ వాడి కేంద్రంలో చిన్న పిల్లల సమక్షంలో స్పెక్ట్రా గ్రూప్ మనేజింగ్ డైరెక్టర్ జగన్మోహన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పిల్లల సమక్షంలో కేక్ కట్ చేసి పిల్లల కు పలకలు, కుర్చీలు, ఆట వస్తువులు అందజేశారు. ఈ సందర్భంగా స్పెక్ట్రా గ్రూప్ ఎ జి ఎమ్ శివుపలల్లి రాజేశం మాట్లాడుతూ స్పెక్ట్రా గ్రూప్ కంపెనీలో పని చేసే వారందరినీ కరోన సమయంలో అదుకున్నారని తెలిపారు. అలాగే కార్పొరేట్ సామాజిక బాద్యత కార్యక్రమంలో భాగంగా కూకట్ పల్లి ఆల్విన్ కాలనీ ప్రాంతంలోని రాజేశ్వరి వృద్ధుల అశ్రయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ జనరల్ మానేజర్లు, ఎం మల్లేశంమారమోని వందన, చీఫ్ మార్కెటింగ్ మానేజర్లు శ్రీగిరి రంగారావు, పి శ్రీకాంత్ ఆర్ ప్రతాప్, మార్కెటింగ్, మానేజర్లు జి శ్రీనివాస్, రామాంజనేయులు డి జయపాల్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టు



మోహన్ బైరాగి, కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శిఎర్రయాకన్న, ఆకాంక్ష ఫౌండేషన్ వ్యవస్థాపకుడు రామారావు, రాజేశ్వరి వృద్ధుల ఆశ్రమం వ్యవస్థాపకులు రాజేశ్వరి, జర్నలిస్టులు వెంకట్, బాలరాజు, రంజిత్, అనిల్, నాగార్జున, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# మిలీషియా సభ్యుల అరెస్ట్


## నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన మిలీషియా సభ్యులు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అరెస్టు




చర్ల, ఫిబ్రవరి 02 (నవతరం): చర్ల మండలం కొండవాయి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో చర్ల పోలీసులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, సిఆర్పిఎఫ్ 141 బెటాలియన్ 'బి' కంపెనీ సిబ్బంది కలిసి సంయుక్తంగా నిర్వహించిన కూంబింగ్ ఆపరేషన్ లో ఛత్తీస్గఢ్ రాష్ట్రం, సుక్మా జిల్లా, కిష్టారం పిఎస్ పరిదిలోని డోకుపాడ్ గ్రామం, గొత్తికోయ కులానికి చెందిన ఆరుగురు నిషేదిత సిపిఐ మావోయిస్ట్ పార్టీ మిలీషియా సభ్యులు ఒక గ్రామ కమిటీ అధ్యక్షుడు కల్మ సత్యం (20), కల్మ జోగా(25), మడివి మంగ(25), మడకం అయితా (28), కికిడి జోగా (30), వండో ఉంగా (45),కల్మ భీమా (21)లను అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు కాబడిన ఏడుగురు వ్యక్తులు గత మూడు సంవత్సరాల కాలంగా నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన విప్లవ ప్రజా సంఘం (ఆర్పీసీ) నందు మిలీషియా సభ్యులుగా పనిచేస్తూ, తెలంగాణ-ఛత్తీస్గర్ సరిహద్దు ప్రాంతంలో మావోయిస్టు పార్టీ నాయకుల ఆదేశాల ప్రకారం చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అలాగే దాదాపు రెండు నెలల క్రితం నిషేదిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ నాయకుల ఆదేశాల మేరకు, పోలీసు వారిని చంపాలనే ఉద్దేశ్యంతో, ఇతర దళ సభ్యులు మరియు మిలీషియా సభ్యులతో కలిసి కొండవాయి గ్రామ సమీప అటవీ ప్రాంతంలో ప్రెషర్ మైన్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది. వీరు ఏర్పాటు చేసిన ప్రెషర్ మైన్స్ ను పోలీసు వారు గుర్తించి నిర్వీర్యం చేయడం జరిగిందని, గత కొన్ని సంవత్సరాలుగా తెలంగాణ ప్రాంత ప్రజల నమ్మకం ఆదరణ కోల్పోయిన నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ, గత కొంతకాలంగా ఛత్తీస్గర్ రాష్ట్రానికి చెందిన ఆదివాసీలను తెలంగాణ మావోయిస్టు పార్టీ దళ సభ్యులుగా మిలీషియా సభ్యులుగా చేర్చుకుంటూ, పార్టీ ఉనికి కోసం వారి చేత తెలంగాణ-ఛత్తీస్గర్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతంలో చట్ట వ్యతిరేక పనులు చేయిస్తున్నది. మావోయిస్టు పార్టీ నాయకులు తమ వ్యక్తిగత ప్రయోజనాల కోసం అమాయకపు ఆదివాసీలను బలవంతంగా పార్టీలో సభ్యులుగా చేర్చుకొని, ఆదివాసి ప్రజలను ఆదివాసీల చేతనే బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు కూడా పాల్పడుతున్నారు. వారికి సహకరించని ఆదివాసులను పోలీసు ఇంఫార్మర్ నెపంతో అతి కిరాతకంగా హత్యలు చేస్తూ, వారి కుటుంబాలను నాశనం చేస్తూ, వారి పిల్లలను అనాథలుగా మారుస్తున్నారని భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ పేర్కొన్నారు. నిషేధిత సిపిఐ మావోయిస్ట్ పార్టీకి ప్రత్యక్షంగా కాని పరోక్షంగా కాని సహకరిస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నామని, ప్రస్తుతం మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై ప్రజలలో ఆదరణ లేకపోవడం వల్ల, ఈ సిద్ధాంతాలు విజయం సాధించలేవనే నిర్ణయానికి వచ్చి, ప్రశాంత జీవనం గడపాలని నిర్ణయించుకొని అనేకమంది మావోయిస్టు పార్టీ నాయకులు, సభ్యులు పోలీసు వారి సమక్షంలో లొంగిపోవడం జరుగుతుంది. మావోయిస్టు పార్టీ నుండి బయటికి వచ్చి జనం ప్రవంతిలో కలవాలనుకునేవారు తమ దగ్గరలోని పోలీస్ స్టేషన్ గాని, బంధుమిత్రుల ద్వారా గాని మరియు ఎస్పీ గారి వద్దకు కానీ నేరుగా వచ్చి సంప్రదించగలరని, భద్రాద్రి కొత్తగూడెం పోలీసువారి తరపున మనవి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లతీఫ్ కుమార్ సాహు, 2 %×%/సి, సిఆర్పిఎఫ్ 141బెటాలియన్ అధికారులు కమల్ వీర్ యాదవ్,లతీఫ్ కుమార్ సాహు, చర్ల పోలీస్ స్టేషన్ సిఐ బి.అశోక్ పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం, స్థలం దస్తావేజులు అపహరణ

అశ్వారావుపేట, ఫిబ్రవరి 2 (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వారావుపేట మండల కేంద్రంలో, నెహ్రు నగర్ కాలనీ నందు అద్దె ఇంట్లో నివాసముంటున్న తోర్లపాటి సాంబశివరావు అనే వ్యక్తి వద్దనుండి తన దగ్గర బంధువైన వడ్లగూడెం గ్రామానికి చెందిన గోరింకల లక్ష్మీనారాయణ, వయస్సు 32 సంవత్సరాలు, సాంబశివరావుని నమ్మించి, ఒక వారం రోజులపాటు తనతోపాటు ఉంటూ, తాను అమ్మిన వడ్లగూడెం గ్రామంలోని ఐదు సెంట్ల స్థలానికి చెందిన పత్రాలను, దస్తావేజులను, ఏపీ 20 ఏజీ 7085, డిస్కవర్ 100 సిసి- ఎరుపు రంగు వెహికల్ తో పాటు కరెంటు డ్రిల్ మిషన్ ,స్లాబ్ కట్టర్ ,వాల్ కటింగ్ మిషన్, మొత్తం కలిపి సుమారు 50 వేల రూపాయల విలువచేసే వస్తువులను దొంగిలించి, 31/12/2022 వ తారీకున పరారయ్యాడు. ఆ సమయంలో సాంబశివరావు ఇంటి వద్ద లేకపోవడం, అతని పూర్తిగా నమ్మి ఆశ్రయం ఇవ్వడం, అదే అదనుగా భావించిన లక్ష్మీనారాయణ అలియాస్ లచ్చిగాడు వడ్ల గూడెం గ్రామంలో సుమారు ఐదు సెంట్ల స్థలము దస్తావేజు పేపర్లను తీసుకొని వెళ్ళిపోయినట్లు బాధితుడు రోదిస్తున్నాడు. వారం రోజులుగా సాంబశివరావు సదరు వ్యక్తిని ఎంత వెతికినా దొరకకపోవడంతో, సత్తుపల్లి మండలం, కిష్టాపురం గ్రామానికి చెందిన లచ్చిగాడి పెద్దమ్మ కరుణ ను ఈ విషయంపై ఎంక్వయిరీ చేయగా, లచ్చిగాడి సొంత గ్రామమైన వడ్ల గూడెం, కొండా మంగయ్య అనే బంధువు దగ్గరకు వెళ్లి ఉండవచ్చునని చెప్పడంతో, కొండా మంగయ్య ఇంటి దగ్గర ప్రాంతంలో వెతుకులాడి ఎంతకీ దొరకకపోవడంతో, ది 7/01/ 2023న స్థానిక అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. వస్తువులు స్థలం డాక్యుమెంట్లు ఎత్తుకుపోయిన వ్యక్తి మేనమామకు ఫోన్ ద్వారా విషయం తెలియపరచడంతో, ఆ డాక్యుమెంట్స్ తన వద్ద ఉన్నట్లు చెబుతూ, పోయిన వస్తువులకు, వెహికల్ కు కలిపి ఎంత ఖర్చవుతుందో అంత డబ్బులు తానే ఇస్తాను అంటూ చెప్పడం విశేషం. ఇవ్వమని సాంబశివరావు అడగడంతో, ఇదిగో వస్తున్నా అంటూ వారం రోజులుగా సమాధానం చెప్పి, ప్రస్తుతం చేతులెత్తేసినట్లు





చరవాణి ద్వారా సాంబశివరావుకి తెలియపరచినట్లు సమాచారం. ఎస్సై రాజేష్ కుమార్ దొంగను వెతికి పట్టుకొని, వస్తువులను, స్థలం విలువ పత్రాలను (దస్తావేజు పేపర్లను) సాధ్యమైనంతవరకు అతని నుండి రికవరీ చేసి అప్పగిస్తామని తెలియజేశారు. సాంబశివరావు ఎలక్ట్రికల్ మెషిన్లు, పనిచేసుకోవడానికి, వివిధ ప్రాంతాలకు తిరిగి జీవనం గడుపుకోవడానికి ద్విచక్ర వాహనం అపహరణకు గురికావడంతో, చాలా ఇబ్బందులు పడుతున్నట్లు తెలియజేశాడు.

# ఆర్‌ఎడిఎస్ రైతు సహాయ సహకార సంఘం రైతు పాలిట వరం



అశ్వరావుపేట, ఫిబ్రవరి 2 (నవతరం): రైతుకు విత్తన దశ నుండి పంట అమ్మేంతవరకు ఈ సంస్థ రైతుకు తోడుగా ఉంటుంది. అన్నదాతకు అవసరమైన సలహాలు సూచనలు చేస్తూ, వెన్నంటి ఉండి అవసరమైన తోడ్పాటుకు చేయూతనిస్తుంది. అంటూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వరావుపేట నియోజకవర్గ కేంద్రంలో, రైతు బాగుండాలి అనే సదుద్దేశంతో, ఎన్ ఏ పి డి సి ఎల్ కిసాన్ పరివార్, సెంట్రల్ గవర్నమెంట్ వారి ప్రోత్సాహంతో తెలంగాణ రాష్ట్రంలో రైతు మేలుకోరి ఈ సంస్థ నెలకొల్పబడింది. జిల్లాలో ఐదు నియోజకవర్గాలలో ఐదు మండలాలలో ఐదు జీపీలు ఎన్నుకోవడం జరిగింది. ఐదు జీపీలలో జిపికి 100 మంది రైతులు ఎన్నిక సభ్యత్వ గ్రూప్ కి 25 మందిని ఎన్నుకోవడం, సభ్యత్వ గ్రూపులోని 25 మంది సభ్యుల్లో ఇద్దరు టీమ్ లీడర్స్ ని ఎన్నుకొనుట జరిగిందని సంస్థ డైరెక్టర్ ప్రకటించారు. ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యం సభ్యత్వ రుసుము రెండు వేలకు పైగా ఉన్నప్పటికీ రైతులకు మాత్రం ఉచిత సభ్యత్వం ఇప్పించడం జరుగుతుందని సంస్థ డైరెక్టర్ ఈ సందర్భంగా తెలియజేశారు. అంతేకాక రైతులకు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేయడం జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి రైతు కుటుంబంలో ఒకరికి సభ్యత్వం ఇవ్వబడుతుందని, ఆ రైతు చిన్నా సన్న కారు రైతు మాత్రమే అయి ఉండాలని, పట్టాదారు పాసు బుక్కు తో పాటు ఆధార్ కార్డు సమర్పించవలసి ఉంటుందని తెలియజేశారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి రైతుకు వెన్నంటి ఉండి పంటకు గిట్టుబాటు ధర, వ్యవసాయ పరికరాలు రాయితీలపై అందజేస్తూ, విత్తన దశ నుండి పంట అమ్మే వరకు రైతుకు తోడుగా ఉంటుందని ఆయన ప్రకటించారు. అశ్వరావుపేటలో జంగారెడ్డిగూడెం హైవేలో పోస్ట్ ఆఫీస్ రోడ్డుకు ఎదురుగా తమ ఆఫీసు ఓపెనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రాజెక్ట్ మేనేజర్ రాంప్రసాద్, చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ విగ్నేష్ సంస్థ ప్రతినిధులు, అధిక సంఖ్యలో రైతులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# కృషి పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ఫిబ్రవరి 2 (నవతరం): భద్రాచలం, ఫిబ్రవరి 2 ( నవతరం): కృషి ,పట్టుదల ఏదైనా సాధించాలనే తపన ఉంటే, కష్టసాధ్యమైన పనిని కూడా సులభంగా నెరవేర్చుకోవచ్చని మనసులో అనుకొని ప్రయత్నిస్తే ఎంతటి కార్యంనైనా సాధించవచ్చు అని నిరూపించిన కొర్స సప్న పదిమంది గిరిజన ,విద్యార్థిని విద్యార్థులలో స్ఫూర్తి నింపిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి( జనరల్) (ఇన్చార్జి) ఆర్ సి ఓ డేవిడ్ రాజ్ అన్నారు. గురువారం నాడు తన చాంబర్లో పాల్వంచ మండలంలోని రామవరం గ్రామంలో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఎనిమిదో తరగతి చదువుతున్న కోర్స స్వప్న, జనవరి 6 నుండి 20 రోజులపాటు డార్జిలింగ్ లోని హిమాలయ మౌంట్ ఇన్స్టిట్యూట్ తరపున హెచ్ఎంఐ మౌంట్ శిఖరాన్ని 12,000 ఫీట్లు అధిరోహించి బంగారు పతకం సాధించడం రామవరం ఈఎంఆర్ఎస్ పాఠశాలకు గొప్ప పేరు వచ్చేలా చేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లోని ఈఎంఆర్ఎస్ పాఠశాలల నుండి 33 మంది విద్యార్థినిలు మౌంట్ శిఖరాన్ని అధిరోహించడానికి వెళ్లగా మన రాష్ట్రానికి ఐదు బంగారు పతకాలు, నాలుగు సిల్వర్ పథకాలు, నాలుగు కంచు పథకాలు ,రావడం జరిగిందని దానిలో భాగంగా బంగారు పతకం ఈ ఏం ఆర్ ఎస్ పాఠశాల రామవరం రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దుమ్ముగూడెం మండలం ఆర్లగూడెం గ్రామానికి చెందిన కొర్ష స్వప్న యొక్క తల్లిదండ్రుల గోపి, శాంతి చాలా పేద కుటుంబం అయినా స్వప్న యొక్క ధైర్యసాహసాలను మెచ్చి ,మౌంట్ శిఖరానికి



అధిరోహించడానికి పంపించడం జరిగిందని ఈ బాలిక మౌంట్ శిఖరాన్ని అధిరోహించడానికి స్ఫూర్తినిచ్చిన కళాశాల ప్రిన్సిపాల్, పిఈటి, ఉపాధ్యాయులు ఆమె వెన్నంటే ఉండి 12000 ఫీట్లు ఎక్కి బంగారు పతకం సాధించడం వలన పాఠశాలలోని తోటి విద్యార్థినిలు ఆమెని అభినందించారు. అనంతరం కొర్స స్వప్నకు మరియు పాఠశాల పి ఈ టికి శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత, వైస్ ప్రిన్సిపాల్ గౌతమి, పి ఈ టి హేమని ,తదితరులు పాల్గొన్నారు.




## జూట్ పరిశ్రమ పనులు నిలిపివేయాలి

కామారెడ్డి, ఫిబ్రవరి 2 (నవతరం):కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం లింగంపల్లి గ్రామంలో ప్రభుత్వ జూట్ పరిశ్రమ మళ్ళీ వివాదాంలోకి చేరింది. నేడు పరిశ్రమ పనులు ప్రారంభించడంతో రైతులు పెద్దఎత్తున అక్కడికి చేరుకుని ఆందోళన చేపట్టారు. వెంటనే పనులు నిలిపివేయాలని డిమాండ్ చేశారు. గతంలో పనులు ప్రారంభిస్తే రైతులందరం అడ్డుకుని కాంగ్రెస్ నేత మదన్ మోహన్ సహకారంతో రెండు నెలలుగా పోరాడి కోర్టులో కేసు వేసామన్నారు. ఈ కేసు ఇంకా కోర్టులో కొనసాగుతుండగానే పనులు ఎలా మొదలు పెడతారని రైతులు టిప్పర్లను అడ్డుకున్నారు. పనులు ప్రారంభిస్తే మళ్ళీ ఆందోళనలు చేస్తామని హెచ్చరిస్తూ పనులు నిలిపివేయించారు.



## భగీరథ కార్మికుల అసెంబ్లీ ముట్టడి

మక్తల్, ఫిబ్రవరి 2 (నవతరం): మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పైన చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం మక్తల్ లో మిషన్ భగీరథ కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల చేశారు. ఫిబ్రవరి 6న చలో అసెంబ్లీ ముట్టడి ఇందిరాపార్క్ మహాధర్నా జయప్రదం చేయాలని జేఏసీ కో కన్వీనర్ ఉమాశంకర్ పిలుపునిచ్చారు. అనంతరం చలో అసెంబ్లీ ముట్టడి కరపత్రాలు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్ గౌడ్, సాబీర్, శేఖర్, రవీందర్, రవి, ప్రసాద్, శివరాజ్, శ్రీనివాస్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలి: కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఫిబ్రవరి 2(నవతరం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు పొందడానికి ప్రజలు తప్పనిసరిగా ఆధార్ కార్డు అప్డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ తెలిపారు. గురువారం పాల్వంచలోని ఐడిఓసి కార్యాలయంలోని సమావేశపు హాలులో ఆధార్ అప్డేట్ ప్రక్రియపై జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు సులభంగా పొందేందుకు ఆధార్ అప్డేట్ తప్పనిసరి అని చెప్పారు. ఆధార్ ఆధారంగా సేవలు కొనసాగుతున్నాయని సూచించారు. అన్ని తహసీల్దార్ కార్యాలయాల్లో రానున్న నెల రోజుల్లో ఆధార్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. 0-6 సంవత్సరాలు ఉన్న చిన్నారులకు అంగన్ వాడి కేంద్రాల ద్వారా ఆధార్ కార్డు జనరేట్ చేయాలని అంగన్వాడి అధికారులను ఆదేశించారు.



## ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు ఎంతో రుణపడి ఉన్నాం

సిద్దిపేట జిల్లా, ఫిబ్రవరి 2 (నవతరం):గూడెం గ్రామపంచాయితీ లో ఎన్ఆర్ఈజీసీ నిధుల ద్వారా 20 లక్షల సీసీ రోడ్ పనుల ప్రారంభం చేశారు బెజ్జంకి మండల జెడ్పీటీసీ కనగండ్ల కవిత తిరుపతి. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లాలో ఏ మండలనికి లేనివిధంగా మంత్రి తన్నీరు హరీశ్ రావు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎన్నడూ లేని విధంగా నిధులు కేటాయించరని మండలంను అభివృద్ధిలో ముందుకు తీసుకు పోతున్నారని, మంత్రి వర్యులు తన్నీరు హరీశ్ రావుకు, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ కు ఎంతో ఋణపడి ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దావా రాజశ్రీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చు రాజయ్య, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, పాక్స్ డైరెక్టర్ గుడెల్లి లక్ష్మణ్, పంచాయితి కార్యదర్శి లావణ్య, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## రెడ్డి హాస్టల్‌కు భూమిపూజ

హైదరాబాద్ : రాజాబహదూర్ వెంకటరామారెడ్డి (ఆర్‌బీవీఆర్) వసతి గృహ భవన నిర్మాణం కోసం ప్రభుత్వం తరపున రూ.5 కోట్లు మంజూరు చేయడంతోపాటు, రోడ్డు ఎంట్రీ కోసం అవసరమైన ఒక ఎకరం స్థలం కేటాయించే అంశాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్తానని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు భరోసా ఇచ్చారు. రాజేంద్రనగర్‌లో నూతనంగా నిర్మించ తలపెట్టిన రాజాబహదూర్ వెంకటరామారెడ్డి వసతి గృహ భవన నిర్మాణ పనులకు మంత్రులు సబితాఇంద్రారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మదన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీ వాణీదేవి తదితరులతో కలిసి మంత్రి హరీశ్‌రావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజాబహదూర్ వెంకటరామారెడ్డి పేరు మీద మరో నూతన వసతి గృహ భవనానికి శంకుస్థాపన చేయడం సంతోషకరమని చెప్పారు.



## శ్రీ సరస్వతి విద్యాపీఠానికి విరాళాల అందజేత

### శ్రీ సరస్వతి విద్యాపీఠం స్వర్ణోత్సవ విద్యాలయం తరగతి గదికి 3 లక్షల 50 వేలు విరాళాలు అందజేత

కూకట్ పల్లి, ఫిబ్రవరి 2 (నవతరం ): విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలో రూపుదిద్దుకుంటుంది. నేటి బాలలే రేపటి భావి పౌరులుగా తీర్చిదిద్దేది పాఠశాలల్లోనే. అందుకే గుడికి చేసే ఉపకారం కంటే బడికి చేసే సాయం ఎక్కువ అంటారు. అటువంటి పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి విద్యార్థులకు ఉపయోగపడే పనుల కోసం దాతలు ముందుకు వచ్చి విరాళాలు అందించారు. ఆల్విన్ కాలనీ 1వ ఫేజ్ లోని శ్రీ సరస్వతి విద్యాపీఠం స్వర్ణోత్సవ విద్యాలయం విద్యార్థుల కోసం రెండంతస్తుల నూతన భవనాన్ని నిర్మించారు. అయితే మొదటి అంతస్తులోని ప్రథమ తరగతి గది నిర్మాణానికి రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు నాయినేని సూర్య ప్రకాష్ రావు తన కుమార్తె స్వర్గీయ కుమారి నాయినేని నీలిమ జ్ఞాపకార్థంగా 3 లక్షల 50 వేల రూపాయలు విరాళంగా అందించి పాఠశాల, విద్యాభివృద్ధికి సహకరించారు. గురువారం ఈ తరగతి గదిని కూకట్ పల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ సిహెచ్ హనుమంతరావు, నాయినేని సూర్య ప్రకాష్ రావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అర్మనపల్లి సూర్యారావు, సీనియర్ నాయకులు నాయినేనీ పద్మారావు, పాపరావు, వడ్డేపల్లి శ్రీనివాస్ రావు, రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్తులో ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిస్తా

### కిలిమాంజారో పర్వత అధిరోహిని బాణోత్ వెన్నెల

హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నవతరం): భవిష్యత్తులో మౌంట్ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహిస్తానని కిలిమాంజారో పర్వత అధిరోహిని బాణోత్ వెన్నెల తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఆర్అండ్ బి గెస్ట్ హౌస్ లో ఆమె మీడియాతో మాట్లాడారు. 2022 సంవత్సరంలోనే తనకు కిలిమాంజారో పర్వతాన్ని అధిరోహించే అవకాశం వచ్చిందన్నారు. ఆ సమయంలో ఆర్థిక పరిస్థితుల కారణంగా తనకు వెళ్లలేకపోయానని తెలిపారు. అనేకమంది ప్రజాప్రతినిధులను కలిసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. ఈ



సంవత్సరం కూడా తనకు అవకాశం రావడంతో ఆర్థిక సహాయం కోసం అర్థించగా గ్రీన్ ఇండియా ఛాలెంజర్ ఎంపీ జోగినిపల్లి సంతోష్ కుమార్ తనకు ఆర్థికంగా సహాయం చేసారని చెప్పారు. దాంతో గత నెల 26 తేదీ గణతంత్ర దినోత్సవం రోజున 5895 మీటర్ల ఎత్తు, 19341 ఫీట్లు ఉన్న కిలిమాంజారో పర్వతాన్ని అధిరోహించడం జరిగిందని తెలిపారు. పర్వతం ఎక్కే సమయంలో శ్వాస తీసుకోవడానికి కూడా ఇబ్బంది అయినా పట్టుదలతో ముందుకు సాగానని చెప్పారు. కామారెడ్డి పేరును నిలబెట్టాలన్న కసితో వెళ్లి సాధించానన్నారు. అతి చిన్న వయసులోనే ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించిన మలావత్ పూర్ణ తనకు స్ఫూర్తి అని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడమే తన లక్ష్యమని పేర్కొన్నారు. దానికి వివిధ నియోజకవర్గాల నాయకుల సహకారం కావాలని కోరారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు, ఎంజి వేణుగోపాల్ గౌడ్ పాల్గొన్నారు.

# పట్టాలున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



వనపర్తి, ఫిబ్రవరి 2 (నవతరం): పట్టాలున్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని పుట్టా ఆంజనేయులు డిమాండ్ చేశారు. మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ హరిజనవాడలో తెలంగాణ ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా పుట్టా ఆంజనేయులు మాట్లాడుతూ వనపర్తి జిల్లాలోని 18వ వార్డులో 685 మందికి 2008 అక్టోబర్ లో సర్వేనెంబర్ 143, 145 లో ఇండ్ల స్థలాలకు పట్టాలు ఇచ్చారని, కాగా నేటికీ లబ్ధిదారులకు ఇల్లు కట్టుకోవడానికి చోటును చూపలేదని విమర్శించారు.అట్టి స్థలంలో డబల్ బెడ్ రూమ్ లు నిర్మించారని, కాగా పట్టాలు ఉన్న పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని లేనియెడలా ఐదు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్య పై ఫిబ్రవరి మూడో తేదీన వనపర్తి తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టనున్నట్లు, లబ్ధిదారులు వ్యక్తిగత దరఖాస్తులతో ధర్నాకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకీ 40 కోట్లు మంజూరు

### ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్



కామారెడ్డి, ఫిబ్రవరి 2 (నవతరం): కామారెడ్డి నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనులకు ప్రభుత్వం నుంచి 40 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ తెలిపారు. తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కామారెడ్డి నియోజకవర్గంలో ఆర్ అండ్ బి, కెజిబివి పాఠశాలలు, హెల్త్ సబ్ సెంటర్లకు నిధులు మంజూరయ్యాయన్నారు. మాచారెడ్డి మండలంలోని ఘన్ పూర్(ఎం) నుంచి చుక్కాపూర్ వరకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం, డివైడర్, సెంట్రల్ లైటింగ్ కోసం 14 కోట్లు మంజూరయ్యాయన్నారు. బిబిపేట కెజిబివి పాఠశాల అప్ గ్రేడ్ కోసం 2.30 కోట్లు, బిక్కనూరు కెజిబివి పెండింగ్ పనుల కొసం 21 లక్షలు, రాజంపేట కెజిబివి పెండింగ్ పనులకు 39 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. అలాగే ఆర్ అండ్ బి ద్వారా మాచారెడ్డి మండలం గంగారాం తండా రోడ్డుకు 1.25 కోట్లు, ఎదుల్ల గుట్ట తండాకు 65 లక్షలు, మొగిలి గుట్ట తండాకు 85 లక్షలు, మఠంలాల తండాకు 1.75 కోట్లు, బ్రహ్మల పల్లి తండాకు 1.80 కోట్లు, దంతపూర్ తండాకు 65 లక్షలు, సోమార్ పేట తండాకు 90 లక్షలు, బోడ గుట్ట తండాకు 90 లక్షలు, రామారెడ్డి మండలం గొడుగుమర్రి తండాకు 1.02 కోట్లు, మొండి వీరన్న తండాకు 65 లక్షలు, సున్నపు రాళ్ళ తండాకు 1.50 కోట్లు, రమణ తండాకు 90 లక్షలు, వసురాం తండా నుంచి సేవ్లా నాయక్ తండా వరకు 95 లక్షలు మంజూరైనట్టు తెలిపారు. గుండారం మొండివాగు బ్రిడ్జికి 3.25 కోట్లు, అడ్లూర్ రంగంపేట బ్రిడ్జికి 3.25 కోట్లు మంజూరయ్యాయన్నారు. అలాగే హెల్త్ డిపార్ట్ మెంట్ ద్వారా 8 సబ్ సెంటర్లకు 1.60 కోట్లు మంజూరు అయ్యాయని, అంబారిపేట, దోమకొండ, ముత్యంపేట, తిమ్మక్ పల్లి, భవాని పేట, ఎల్లంపేట, ఇసాయిపేట, సింగరాయిపల్లి గ్రామాలకు ఒక్కొక్క సబ్ సెంటర్ కు 20 లక్షల చొప్పున మంజూరయ్యాయని తెలిపారు. నిధులు మంజూరు చేసిన రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి, వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీష్ రావు, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు.




# ఎంపీపీని... ఎమ్మెల్యే అవమానించారా?

అశ్వారావుపేట, ఫిబ్రవరి 2 (నవతరం): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండలో "ఎమ్మెల్యేతో పాటు తెలుగుదేశం నుండి వచ్చిన దళారీలు విలేకరుల సమావేశం పెట్టి ఒక గిరిజన మహిళ అయిన నన్ను చిన్నచూపుతో కించపరిచి మాట్లాడినారు" అంటూ చంద్రుగొండ ఎంపీపీ ఒక సమావేశంలో ఆవేదన వ్యక్తపరిచారు. "ఎమ్మెల్యే ఈ పార్టీలోకి వచ్చిన దగ్గర నుండి మమ్ములను అవమాన పరుస్తా ఉన్నాడంటూ రెండు సంవత్సరముల నుండి అభివృద్ధి కార్యక్రమములో నాతోపాటు కొంతమంది ఎంపీటీసీలను, సర్పంచులను దూరం పెట్టింది గాక ఎమ్మెల్యేతో పాటు వచ్చిన కమిషన్ దారులతో నన్ను కించపరిచే విధంగా మాట్లాడిస్తా ఉన్నారు"అంటూ ఆమె ఆ ఆవేశంతో మండిపడ్డారు. 20 లక్షల అభివృద్ధి పనులను నేను అమ్ముకున్నానని ఆరోపించారు. అలాగే ఈ మండలంలో ఎమ్మెల్యే ఏడు కోట్లు అభివృద్ధి పనులు చేశారని చెప్పినారు. ఆ ఏడు కోట్ల పనులకు ఎమ్మెల్యే ఎంత కమిషన్ తీసుకున్నారో తెలపాలనీ,ఎమ్మెల్యే తాను పెట్టుకున్న మనుషులు ఏ రకంగా అవినీతికి పాల్పడుతున్నారో ప్రజలకు తెలుసు అంటూ ఆమె ఎద్దేవా చేశారు. ఈరోజు నన్ను కించపరిచే విధంగా మాట్లాడిన కొందరు వ్యక్తులు టిఆర్ఎస్ పార్టీని ఓడించటానికి పనిచేసి ఈరోజు మేము బి ఆర్ ఎస్ అని చెప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఆమె మండిపడ్డారు. నేను, నాతోపాటు గెలిచిన ఎంపీటీసీలు, సర్పంచులు టిఆర్ఎస్ పార్టీలో గెలిచాము. మీరు ఏ పార్టీలో గెలిచారో చెప్పండి.అలాగే ఎమ్మెల్యే, అతని మనష్యుల ప్రవర్తన మారకపోతే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారంటూ ఎంపీపీ విమర్శించారు.

# తెలంగాణ త్రీ ఐ విధానంలో ముందుకెళ్తుంది

**మున్సిపల్, ఐటీ శాఖ**
**మంత్రి కల్వకుంట్ల తారక రామారావు**





హైదరాబాద్, ఫిబ్రవరి 2 (నవతరం): హైదరాబాద్ హెచ్ఐసిసి లో మానవ వనరుల సంస్థ ఎన్‌హెచ్ఆర్డీ నిర్వహించిన సదస్సులో మంత్రి శ్రీ కేటీఆర్ పాల్గొని 'డీకోడింగ్ ది ఎకనామిక్ ఫ్యూచర్' అనే అంశంపై ప్రసంగించారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి, హైదరాబాద్ ఐటీ అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వ ప్రగతిశీల పారిశ్రామిక విధానాలు & పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరించారు. తెలంగాణ 3ఐ (ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజివ్ (గ్రోత్) విధానంతో ముందు కెళ్తోందని మంత్రి తెలియచేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు, విధానాలను దేశవ్యాప్తంగా అమలు చేస్తే దేశ ఆర్థికాభివృద్ధి వేగవంతం అవుతుంది అని మంత్రి పేర్కొన్నారు. మానవ వనరుల నిర్వహణ అత్యంత ప్రాముఖ్యతను ఇవ్వాల్సిన అంశం అని పేర్కొన్న మంత్రి, ముఖ్యమంత్రి శ్రీ కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం మానవ వనరులను సరైన రీతిలో ఉపయోగించుకోవడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం లాంటి అనేక విజయాలు సాధించింది అని తెలియచేశారు. హైదరాబాద్ హెచ్ఐసిసి లో ఎన్‌హెచ్ఆర్డీ ఆధ్వర్యంలో నిర్వహించిన 'డీకోడ్ ది ఫ్యూచర్' అనే అంశంపై నిర్వహించిన సదస్సులో మంత్రి శ్రీ కేటీఆర్ పాల్గొన్నారు. తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి, హైదరాబాద్ ఐటీ, స్నేహపూర్వక పారిశ్రామిక విధానాలు, పెట్టుబడి అవకాశాలను మంత్రి వివరించారు. ఆర్థిక వృద్ధిని పెంపొందించేందుకు తెలంగాణలో అమలు చేస్తున్న పథకాలు, విధానాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని సూచించారు. తెలంగాణ 3ఐ (ఇన్నోవేషన్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఇంక్లూజివ్ (గ్రోత్) విధానంతో ముందుకెళ్తోంది అని అన్నారు.

# డెకరేషన్ గోదాంలో భారీ అగ్నిప్రమాదం

## పక్క గోదాంలకు వ్యాపించిన మంటలు
## సకాలంలో స్పందించిన అగ్నిమాపక శాఖ, పోలీసులు
## 13 ఫైర్ ఇంజన్‌ల సహాయంతో మంటలు అదుపు
## అజామాబాద్ ఇండస్ట్రియల్ ఏరియాలో ఘటన



చిక్కడపల్లి, ఫిబ్రవరి 2: ముషీరాబాద్‌లోని అజామాబాద్ ఇండస్ట్రియల్ ప్రాంతంలో ఉన్న ఎంఎస్ డెకరేషన్ గోదాంలో గురువారం తెల్లవారుజామున అగ్నిప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని 13 ఫైర్ ఇంజన్‌ల సహాయంతో మంటలను అదుపు చేశారు. పోలీసులు, అగ్నిమాపక శాఖ అధికారుల కథనం ప్రకారం.. రవీందర్ సింగ్ కొంతకాలంగా వీఎస్‌టీ సమీపంలో ఎంఎస్ డెకరేషన్ గోదాంను నిర్వహిస్తున్నాడు. గురువారం తెల్లవారుజామున 5.20 గంటల ప్రాంతంలో గోదాంలో ఈ అగ్నిప్రమాదం సంభవించింది. డెకరేషన్ పనులకు ఉపయోగించే బట్టలు, ఫైబర్, థర్మాకోల్ వంటి వస్తువులు ఉండటంతో మంటలు కొద్ది సేపటిలోనే గోదాం మొత్తం వ్యాపించాయి. పక్కనే ఉన్న సుగుణ మెటల్స్ కార్యాలయానికి, సుగుణ హరి ఫెర్రో అల్లాయన్స్‌కు కూడా మంటలు వ్యాపించాయి. సమాచారం అందుకున్న ముషీరాబాద్ ఫైర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు వెంటనే సిబ్బందితో పాటు అక్కడి చేరుకున్నారు. ముషీరాబాద్ ఫైర్ స్టేషన్‌తో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన 13 ఫైరింజన్ల సహాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. ఫైర్ సిబ్బందితోపాటు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) కు సంబంధించిన నాలుగు టీమ్‌లు సహాయక చర్యల్లో పాల్గొన్నాయి. ఈ ప్రమాదంతో వీఎస్‌టీ చౌరస్తా వద్ద మూడు గంటలపాటు రోడ్డును మూసి వేశారు. ఫైర్ శాఖ అడిషనల్ డైరెక్టర్ జి.వి. నారాయణరావు, డిప్యూటీ డైరెక్టర్ ప్రసన్న కుమార్, రీజినల్ ఆఫీసర్ పాపయ్య, డీఎఫ్ ఓ శ్రీనివాస్ రెడ్డి, ఏడీఎఫ్ఓ జి.వి.ప్రసాద్, డీఆర్ఎఫ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. చిక్కడపల్లి ఏసీపీ ఏ.యాదగిరి, ఇన్‌స్పెక్టర్ సంజయ్ కుమార్, డీఐ పిడమర్తి నరేశ్ , ఎస్ఐలు సకాలంలో చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో దాదాపు 60 లక్షల వరకు నష్టం జరిగినట్టు తెలుస్తుందని పోలీసులు తెలిపారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

వెంకటాపూర్, ఫిబ్రవరి 02 (నవతరం): నూతన వధూవరులను ఆశీర్వదించారుసబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్. వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎనగందుల సరోజన – రాజయ్య దంపతుల కూతురు శ్రీ లేఖ – సందీప్ కుమార్ ల వివాహానికి వెళ్ళిన తస్లీమా వధూవరులకు నూతన వస్త్రాలు అందించి, ఆశీర్వదించారు.



**కూకట్ పల్లి ఇన్స్పెక్టర్ నర్సింగరావు కు 25వ పెండ్లి రోజు శుభాకాంక్షలు తెలుపుతున్న కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ (టీయూడబ్ల్యూజే143-ఐజేయూ) ప్రధాన కార్యదర్శి ఎర్ర యాకయ్య, సీనియర్ జర్నలిస్టు రామారావు, రామోజీ నవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. - (కుత్బుల్లాపూర్, నవతరం)**

## మూసాపేట్ సర్కిల్‌లో మామూళ్ళ నిర్మాణాలు

లక్ష్యం అని పలువురు స్థానికులు వాపోతున్నారు. ఇది ఇలా ఉండగా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని, నోటీసులతో కాలయాపన చేయకుండా నిర్మాణదారులు చేపట్టిన అక్రమాలను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయాలని హైకోర్టు ఎన్ని మార్లు హెచ్చరించినా మూసాపేట్ సర్కిల్ కార్యాలయంలోని, జోనల్ కార్యాలయం, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, ఇతర అధికారులు కోర్టు ఆదేశాలను ఏ మాత్రం ఖాతరు చేయకపోవడం గమనార్హం. టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు నిర్మాణదారుల నుంచి ముడుపులు తీసుకుంటూ అక్రమ నిర్మాణాలకు తెరలేపుతున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. అడ్డుకోవాల్సిన టౌన్‌ప్లానింగ్ అధికారులు అక్రమ మార్గాల ద్వారా అందినకాడికి దండుకుంటూ చూసీచూడనట్టు వ్యవహరిస్తున్న తీరు కళ్లు మూసుకుని పిల్లి పాలు తాగిన చందగా ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అదనపు పోర్లతో ఎలాంటి సెట్ బ్యాక్ లేకుండా ఆ బాబా ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపట్టి అధికారులకు సవాల్ విసిరారు. కానీ బాబా ఇచ్చే మామూళ్లకు కళ్ళు మూసుకున్నారా%ా%?అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఆ బాబా సెట్ బ్యాక్ లేకుండా అదనపు ఫ్లోర్ల నిర్మాణం చేసి టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రసన్నం చేసుకోవడం మూలంగానే ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విశ్వసనీయ సమాచారం. అధికారులను ప్రసన్నం చేసుకుంటే చాలు అనుమతులు ఎలా ఉన్నా నిర్మాణం ఇష్టారీతిన చేసుకోవచ్చని ఈ బిల్డింగ్ నిర్మాణం చూస్తే అర్థమైపోతుంది. తీసుకున్న అనుమతులకు విరుద్ధంగా నిర్మాణం చేసిన బాబా పై టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకొని నిర్మాణ పనులను ఆపుతారా లేక మాకెందుకులే బాబా మంత్రానికి తలలు ఊపుతారా వేచిచూడాలి.

# చంద్రబాబును మించిన బాబు

**ఇటీవల కొద్దికాలంగా భవన నిర్మాణాలు జోరుగా కట్టడంతో ఇటుక బట్టీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. చాలా వరకు అనుమతులు లేకుండానే కొనసాగుతూ ప్రభుత్వ ఆదాయానికి భారీ గండి కొడుతున్నాయి. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మండల్ పరిధిలో దాదాపుగా 50కి పైగానే ఇటుక బట్టీలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కు చెందిన కొంతమంది వ్యాపారులు వారిలో ఓ బడా 'బాబు' కొంత వ్యవసాయ భూమిని కొన్ని సంవత్సరాలకు లీజుకు తీసుకొని మొదటిగా చిన్న ఇటుక బట్టిని ఆ భూమిలో పెట్టి అధికారులను మ్యనేజ్ చేస్తూ దానికి అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో ఇటుక బట్టి సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేశారు. ఈ సామ్రాజ్యంలో జీరో దందాతో లక్షలు కోట్లు దండుకుంటున్న కొందరు ఇటుక బట్టే వ్యాపారుల తతంగం వారి ఆగడాలు ఎంత మేర ఉన్నాయి, అమాయక కార్మికులను పొట్ట కొడుతూ ఎన్ని లక్షలు దండుకుంటున్నారు అనే వివరాలతో 'నవతరం తెలుగు దినపత్రిక' ప్రత్యేక కథనం మీ ముందుకు...**

## గండి మైసమ్మలో సత్తా చాటుకున్న ఆంధ్రావాలా













మేడ్చల్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 2(నవతరం): ఈ వ్యాపారం జోరుగా కొనసాగిస్తున్నారు. ఇటుకలను తయారీ చేయడానికి తక్కువ ఖర్చుతో ఛత్తీస్గఢ్, ఒడిశా నుంచి కార్మికులను భారీగా తీసుకొచ్చి వారితో ఇటుకలను తయారుచేపించే పని లో నిమగ్నమయ్యారు ఇందులో బాల కార్మికులే ఎక్కువగా ఉండడం గమనార్హం. ప్రతి ఇటుక బట్టీ వద్ద సుమారు నలుగురు నుంచి ఐదుగురు వరకు బాల కార్మికులు పని చేస్తున్న ఏ ఒక మండల అధికారి కూడా అటువైపు చూడడమే లేదంటే ఈ 'బాబు' వారికి ఏ స్థాయిలో ముడుపులు అందిస్తున్నారో అని మండల ప్రజలు గుసగుసలడుతున్నారు.

### అనుమతులు లేకుండా బట్టీలు ఎలా సాధ్యం?

ఇటుక బట్టీల ఏర్పాటుకు ఆయా రెవెన్యూ శాఖ, కాలుష్య నియంత్రణ మండలి, విద్యుత్, అటవీ శాఖల నుండి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాల్సి ఉంటుంది, కానీ ఈ బడా వ్యాపారి మాత్రం అవేవి పట్టించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా వారి వ్యాపారాన్ని సజావుగా సాగిస్తున్నాడు, అంతేకాకుండా ప్రభుత్వ భూముల్లోనూ సైతం వదలకుండా పక్కనే ఉన్న చెరువు లో బట్టీలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయ భూముల్లో ఇటుక బట్టీలు ఏర్పాటు చేయాలంటే నాలా సుంకం చెల్లించాలి. కానీ రైతులకు డబ్బు ఎర చూపి నాలా సుంకం చెల్లించకుండానే వ్యాపారం చేస్తున్నారు. వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి ఈ బట్టీలకు అనుకునే ఉన్న చెరువులు, కుంటల నుంచి మట్టిని తరలిస్తూ ఇటుకల తయారీకి వినియోగిస్తున్నారు.

### అక్రమంగా మట్టి, కలప, బొగ్గు రవాణా..!

ఇటుక తయారీకు ముందుగా పక్కనే ఉన్న చెరువు నుండి అక్రమంగా పెద్ద ఎత్తున మట్టి ని తరలిస్తున్న రెవిన్యూ అధికారులు పట్టించుకోకపోవడంతో సులువుగా ఆ మట్టితో ఇటుకలు తయారు చేయడం జరుగుతుంది. ఇటుకలు తయారీ ఒక వంతు అయితే వాటిని బట్టిగా మార్చి కాల్చడం మరో వంతు ప్రతి రోజూ అడవి నుంచి ట్రాక్టర్లలో కలపను అక్రమంగా తరలిస్తున్నారు. ఒక్క ట్రాక్టర్కు రూ. 2వేల వరకు ఇటుక బట్టీల వారు చెల్లిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కలప తో పాటు సింగరేణి బొగ్గు ను తక్కువ ధరకు దిగుమతి చేసుకోవడం, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు 24గం త్రీఫేస్ కరెంట్ ఉచితంగా ఇస్తున్న మాట అందరికి తెలిసిందే దానిని ఈ వ్యాపారి పక్కనే ఉన్న చెరువు లో ఉన్న నీళ్లు కోసం పెద్దపెద్ద మోటార్ల పెట్టి ఉచిత కరెంట్ ను దుర్వినియోగం చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు మౌనం ఎందుకు వహిస్తున్నారని గట్టిగానే విమర్శలు వెలుపెడుతున్నాయి. ఎటువంటి అనుమతి లేకుండా వ్యాపారం చేయడంతో ప్రభుత్వ ఆదాయానికి గండి పడుతోంది. అధికారులు స్పందించి నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఈ అక్రమ ఇటుక బట్టీలపై స్థానిక జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, మైనింగ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు అనే విషయంపై స్థానిక ప్రజలు కుతూహలంగా ఎదురుచూస్తున్నారు. ఎన్ని లక్షలు ఖర్చు పెడితే ఈ 100 ఇటుక బట్టీలు చంద్రబాబు నాయుడు అనే విషయం పైన కొందరు సామాజిక కార్యకర్తలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామంటూ ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగింది. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ జీరో దందాపై చర్యలు తీసుకుంటారా.. లేదా అని పలువురు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

### పై అధికారులకు రిపోర్ట్ పంపించాం: తహసీల్దార్

ఈ బట్టీలు వ్యవహారంపై ఇప్పటికీ ఆర్డీవో కి రిపోర్ట్ పంపించడం జరిగిందని, పై అధికారులు సూచనలు మేరకు నోటీసులు త్వరలో జారి చేస్తామన్నారు. దుండిగల్ సమీపంలో నిర్వహించే ఇటుక బట్టీలపై కొత్తగా వచ్చిన మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఏం చర్యలు తీసుకుంటారో?.. వేచి చూడాలి!

**(ఈ బట్టీలపై మరిన్ని కథనాలు... మీ ముందుకు నవతరంలో)**



WANTED REPORTERS
నవతరం
తెలుగు దినపత్రిక
జర్నలిస్ట్ కావాలన్న
కోరిక ఉందా...
ఐతే నవతరం మీ కోసం
అద్భుతమైన అవకాశం కల్పిస్తుంది.
వివరాలకు : 9100357326
navataramtelugudaily@gmail.com

# కాలా బార్బేరియన్

ప్రజ్ఞన్, వరుణ్ సింగ్, స్థుతి, చయనిక ప్రధాన పాత్రలో నటిస్తున్న సినిమా 'కాలా బార్బేరియన్'. ఈ చిత్రాన్ని ఫ్రెండ్స్ అండ్ ఫిలింస్ పతాకంపై హిందీ, తెలుగులో రూపొందిస్తున్నారు. జింటో చాకో శామ్యూల్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ పతాకంపై పరుపాటి శ్రీనివాస రెడ్డి తెలుగులో విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటున్న ఈ సినిమా పోస్టర్, టైటిల్ లాంఛ్ కార్యక్రమం హైదరాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో దర్శకుడు ఎన్ శంకర్, తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్ శంకర్ మాట్లాడుతూ%ొా%'ట్రైలర్ బాగుంది. ప్రజ్ఞన్ తన క్యారెక్టర్‌లో బాగా నటించాడు.ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా' అన్నారు. తెలంగాణ సాహిత్య అకాడమీ ఛైర్మన్ జూలూరి గౌరీశంకర్ మాట్లాడుతూ%ొా%'సినిమా సమాజాన్ని చైతన్యవంతం చేయాలి. ఈ చిత్రంలో వినోదంతో పాటు మంచి సందేశం కూడా ఉందని తెలుస్తున్నది. కరీంనగర్ నుంచి సినీ రంగానికి వచ్చిన ప్రజ్ఞన్ పేరు తెచ్చుకోవాలి' అన్నారు. నటుడు ప్రజ్ఞన్ మాట్లాడుతూ%ొా%'పుణెలో పనిచేస్తూనే నటనలో శిక్షణ పొందాను. ఈ చిత్రంతో మిమ్మల్ని ఆకట్టుకుంటానని ఆశిస్తున్నా' అన్నారు.

# సల్మాన్ ఖాన్ కిసీ కా భాయ్ కిసీ కా జాన్ టీజర్




బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ నటిస్తోన్న తాజా ప్రాజెక్ట్ 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' . రిపబ్లిక్ డే సందర్భంగా ఒకరోజు ముందే (జనవరి 25న) ఈ సినిమా టీజర్‌ను రిలీజ్ చేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించారు మేకర్స్. ఈ విషయాన్ని తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్ కూడా విడుదల చేశారు. ముందుగా ఇచ్చిన అప్‌డేట్ ప్రకారం ఈ మూవీ టీజర్‌ను మేకర్స్ లాంఛ్ చేశారు. ఫర్హాద్ సమ్‌జీ దర్శకత్వంలో వస్తోన్న ఈ చిత్రంలో పూజా హెగ్డే హీరోయిన్‌గా నటిస్తుంది. టాలీవుడ్ హీరో వెంకటేశ్ కీ రోల్ పోషిస్తున్నాడు. ఈ చిత్రంలో జగపతి బాబు, భాగ్యశ్రీ, భూమికా చావ్లా, మాళవికా శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాంచరణ్ అతిథి పాత్రలో మెరవబోతున్నాడు. కిసీ కా భాయ్ కిసీ కా జాన్ చిత్రాన్ని ముంబై, హైదరాబాద్, లడఖ్ లొకేషన్లలో షూట్ చేశారు. హోంబ్యానర్ సల్మాన్ ఖాన్ ఫిలిమ్స్ బ్యానర్‌లో సల్మాన్ ఖాన్ తెరకెక్కిస్తున్నాడు. ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 21న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.



పలు వైవిధ్యమైన చిత్రాలతో ప్రతిభ గల హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది కీర్తి సురేష్. నాయిక ప్రధాన చిత్రాలతో పాటు స్టార్ హీరోల సరసన కమర్షియల్ సినిమాలు చేస్తూ దక్షిణాదిలో స్టార్‌గా ఎదిగింది. ఈ అందాల తార పెండ్లి కుదిరిందనే వార్తలు తాజాగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. చిన్ననాటి స్నేహితుడు, కేరళకు చెందిన ఓ వ్యాపారవేత్తని కీర్తి వివాహం చేసుకోబోతున్నదని చెప్పుకుంటున్నారు. ఈ నాయిక గత కొన్నేండ్లుగా ఈ బిజినెస్‌మేన్‌తో ప్రేమలో ఉందట. వీరి పెండ్లి పెద్దల అంగీకారంతో జరగబోతున్నది. అయితే ప్రస్తుతం కీర్తి ఒప్పుకున్న సినిమాలు పూర్తిచేసిన తర్వాతనే వివాహం జరపాలని భావిస్తున్నారట. ఈ విషయంపై ఈ తార ఇప్పటిదాకా స్పందించలేదు. తను ప్రేమ వివాహమే చేసుకుంటానని గతంలో కీర్తి తెలిపింది. ఆమె కెరీర్ చూస్తే కొన్ని అపజయాలు ఎదురైనా జోరు తగ్గడం లేదు. తెలుగు, తమిళంలో వరుస చిత్రాల్లో నటిస్తున్నది. తెలుగులో చిరంజీవి సోదరిగా 'భోళా శంకర్', నానితో 'దసరా' సినిమాలతో పాటు తమిళంలో 'మామన్నన్', 'రివాల్వర్ రీటా', 'రఘుతాథ' వంటి చిత్రాలు చేస్తున్నది.

# కేరళ వ్యాపారవేత్తతో కీర్తి ప్రేమ వివాహం